క్లుప్తంగా

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



సిరికొండ: ఎండలు తీవ్రంగా ఉన్నందున వడ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుదర్శనం తెలిపారు. మండల కేం ద్రంలోని పీహెచ్‌సీని గురువారం ఆయన తని ఖీ చేశారు. సీజనల్ వ్యాధులు, వడదెబ్బ నివా రణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. మ లేరియా రాకుండా దోమల నివారణకు తీసుకో వాల్సిన చర్యలను వివరించారు. ఈ నెలలో పదవీ విరమణ పొందుతుండటంతో ఆయన ను స్థానిక సిబ్బంది సన్మానించారు. మెడికల్ ఆఫీసర్ అరవింద్ తదితరులు ఉన్నారు.

మత రాజకీయాలు సరికావు



సిరికొండ: దేశంలో మత రాజకీయాలు చేయ డం సరికాదని, మత రాజకీయాలను తన ఎ జెండాగా చేసుకున్న బీజేపీ గెలిస్తే ప్రజాస్వామి కవాదులు జైలుకెళ్లడం తప్పదని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం 'ప్రజా వ్యతిరేక ఫాసిస్టు బీజేపీని ఓడించండి' అనే అంశంపై మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీని ఓడించా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాయ కులు రామకృష్ణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, పీఏసీఎస్ చైర్మన్ గంగాధర్, దేగాం సాయన్న, బాబన్న, నర్సారెడ్డి, చందర్, సుమన్, నర్సింగ్, దామోదర్, సాయారెడ్డి, లిం బాద్రి పాల్గొన్నారు.

బీజేపీ బహిరంగ సభకు తరలిన నేతలు



సిరికొండ: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన బీజేపీ బహిరంగ సభకు మం డలానికి చెందిన పార్టీ శ్రేణులు భారీగా తరలివె ళ్లారు. ద్విచక్ర వాహనాలతో వారు ర్యాలీగా వెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజే శ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రామస్వామి, గోపి, శం కర్, గంగామురళి, రంజిత్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, అజయ్, మారుతి తదితరులు ఉన్నారు.

మేడే పోస్టర్ల ఆవిష్కరణ




తెయూ(డిచ్‌పల్లి): తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట గురువారం తెలంగాణ యూని వర్సిటీ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూని యన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి బికోజీ మాట్లా డుతూ.. నేడు కార్మికుల హక్కులను పాలకులు కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడికి గురిచే స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెయూ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రపం చ కార్మిక దినోత్సవం మే1న సెలవు దినం ప్రకటించాలన్నారు. యూనియన్ ప్రతినిధులు మధులిక, సుధీర్, రవీందర్‌నాయక్, రమేష్, గులాబ్, గంగాధర్, జమున రాణి, భవాని, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు ఇన్సూరెన్స్ వర్తింపచేయాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని యూనివర్సిటీ అధ్యాపకులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింప జే యాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అ సోసియేషన్(టూటా) అధ్యక్షుడు డాక్టర్ ఏ.పు న్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తె యూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో గురువారం పున్నయ్య అధ్యక్షతన టూటా సబ్ కమిటీ స మావేశం నిర్వహించారు. 2014లో నియామ కమైన అధ్యాపకులకు పదోన్నతులు కల్పించా లని టూటా ప్రధాన కార్యదర్శి మోహన్‌బాబు డిమాండ్ చేశారు. ఏడవ పీఆర్‌సీ బకాయిలను విడుదల చేయాలని కోశాధికారి నాగరాజు డి మాండ్ చేశారు. అనంతరం టూటా ఎగ్జిక్యూటి వ్ కమిటీ మెంబర్లుగా శిరీష బోయపాటి, నా గరాజు పాత, ప్రసన్న రాణి, జమీల్ అహ్మద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు స త్యనారాయణ, రాజేశ్వరి, సహాయ కార్యదర్శు లు బాలకిషన్, నీలిమ పాల్గొన్నారు.

ఇంకుడుగుంతలు ఏవి?

- నగరంలో కానరాని నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



నిజామాబాద్‌నాగారం: భూగర్భ జలాల వృద్ధి కో సం ప్రతి భవనం నిర్మాణ సమయంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వాలు ఆదే శాలు ఇచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో ఆదేశాలు కాగి తాలకే పరిమితమయ్యాయి. నగరంలో జోరుగా భ వనాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు జరుగుతున్నా యి. అయినా ఎక్కడ కూడా ఇంకుడుగుంతల నిర్మా ణాలు కనిపించడం లేదు. ఇళ్ల నిర్మాణంలో ఇంకు డు గుంతల నిర్మాణం తప్పనిసరి తెలిసినా ఎవరూ నిబంధనలు పాటించడం లేదు. దీంతో పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సర్వే చేయాలని ఆదేశాలు..

బెంగూళూర్‌లో నీటి సమస్య తలెత్తిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈక్రమం లో 300గజాల స్థలం, ఆపైన ఉండే స్థలంలో ఇళ్లు, అపార్టుమెంట్‌లు ఇతర భవనాల లెక్కలు తీయా లని ఆదేశాలు ఇచ్చింది. ఇందులో ఎంతమంది ఇం కుడు గుంతలు నిర్మించుకున్నారో, ఎంతమంది నిర్మించలేదో పూర్తి వివరాలతో సర్వే చేయాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు నిజామాబాద్ నగరంలో అధికారులు పర్య టించి సర్వే చేపట్టనున్నారు. ఇంకుడు గుంతల ని ర్మాణం కోసం ఫీజులు చెల్లించిన వారి వివరాల జాబితా మున్సిపల్ వద్ద ఉంది. దీంతో అధికారులు నగరంలో సర్వే చేపట్టనున్నారు.

సర్వే చేస్తున్నాం..

నగరంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు ఎంత వరకు జరిగాయో సర్వే చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. నగరంలో 300 గజాల పైన ఇళ్లు, అపార్టుమెంట్‌లు నిర్మించుకున్న వాటిని పరిశీలించనున్నాం. ఎంతమంది ఇంకుడు గుంతలు నిర్మించారో, ఎవరు నిర్మించుకోలేదో పూర్తిగా సర్వే చేయడం జరుగుతుంది. ఇప్పటికే టౌన్‌ప్లానింగ్ టీపీఎస్ సర్వే ప్రారంభించారు.

– కరుణాకర్, టీపీవో, నిజామాబాద్

ఫీజు చెల్లిస్తున్నా..

నిజామాబాద్ నగరంలో ప్రతినిత్యం ఇళ్ల అను మతి కోసం పదుల సంఖ్యలో టౌన్‌ప్లానింగ్‌కు దరఖాస్తులు వస్తున్నాయి. టీఎస్‌బీపాస్ చట్టం ప్రకారం 21రోజుల్లో అనుమతి ఇవ్వాల్సి ఉం టుంది. ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే ఫో టోలు, పూర్తి సమాచారంతో మున్సిపల్ కార్యా లయంలో దరఖాస్తుదారులు వివరాలు అందిం చాలి. దీంతో ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే ఫీజులను లబ్ధిదారులకు వెనక్కి ఇచ్చేస్తారు. కాగితాల్లో మాత్రం ఇంకుడు గుంతలకు సంబం ధించి చార్జీలు చెల్లించి నిర్మించుకుంటామని దర ఖాస్తుదారులు చెబుతున్నారు. సుమారుగా రూ. 7 వేలకు ఫీజు చెల్లించి 300గజాల లోపు ఇళ్ల ని ర్మిస్తే 6.3 ఫీట్లతో వెడల్పు, 8ఫీట్ల లోతు ఉండా లి. 300గజాల కన్నా విస్తీర్ణంలో నిర్మిస్తే రెండు, మూడు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. ముఖ్యంగా అపార్టుమెంట్‌లకు తప్పనిసరిగా ఉంటుంది. మున్సిపల్‌కు ఫీజు రావడంతో కచ్చి తంగా నిర్మించుకుంటున్నారని అధికారులు అ నుకోవడం గమనార్హం. ఇళ్ల నిర్మాణం జరిగిన ప్పుడు పరిశీలనకు వెళ్లిన అధికారులు ఇంకుడు గుంతలు ఎంతవరకు నిర్మిస్తున్నారో కూడా పరిశీలించకుండానే మమా అనిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుదర్శనం

నిజామాబాద్‌నాగారం: లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకొని, సెంటర్లను సీజ్ చేస్తామని డీఎంహెచ్‌వో సుదర్శనం పేర్కొన్నారు. నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాల యంలో గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆ ధ్వర్యంలో గర్భస్థపూర్వ గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం, జిల్లాస్థాయి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడమే కాకుండా, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై, లింగ సమానత్వము, లింగ వివక్ష, బేటి బచావో బేటి పడావోపై సదస్సులు నిర్వహిం చాలన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారి వారి అభిప్రాయాలని తెలియజేయడమే కాకుండా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా పలు అంశా లను ఆమోదించారు. వైద్యులు రోహిణి, శరణ్య, శ్రావణి, వెంకటేష్, సిబ్బంది శ్రీలత, రాధా, ఘ న్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా సిబ్బంది కల్పన, ఐసీ డీఎస్ సిబ్బంది సౌమ్య, డెమో గంగాధర్, ఏవో చం దర్, దేవేందర్ పాల్గొన్నారు.

పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు



బోధన్‌టౌన్/నిజామాబాద్ అర్బన్: పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని డీఐఈవో రవికుమార్ అన్నారు. బోధన్‌లోని ఉషోదయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడంతో వారిని కార్యాలయంలో గురువారం సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సూర్యప్రకాశ్, డైరె క్టర్ దుష్యంత్, ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ



ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యలయంలో గురువారం మండలంలోని 19 గ్రామ పంచాతీలకు చెందిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ నిర్వహించినట్లు ఎంపీడీవో మల్లేష్ తెలిపారు. డీఆర్‌డీవో సాయాగౌడ్ ఆధ్వ ర్యంలో ఆయా గ్రామాల క్రింద ఉపాధి పనులు చేయించిన ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మట్లాడుతూ.. ఆడిట్‌లో ఏమైన తప్పులుంటే వాటికి సంబందించిన నివేదిక హైద రాబాద్ నుంచి వస్తుందని తెలిపారు. ఆడిట్ లెక్కల్లో తేడా ఉంటే గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు బాధ్యులవుతారని వివరించారు. విజి లెన్స్ ఆఫీసర్ నారాయాణ, అధికారులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి లేగదూడ మృతి

ఎడపల్లి: మండలంలోని జానకంపేట్ శివారు లో గురువారం గూడ్స్ రైలు కింద పడి లేగ దూడ మృ తి చెందింది. రెండు ఇంజిన్ల మధ్య ఇరుక్కున్న లేగ దూడను బయటికి తీయడానికి సిబ్బంది గూడ్స్ రైలును నిలిపి వేసి బయటికి తీశారు. ఈ ఘటన రైల్వే గేట్‌కు కూత వేటు దూరంలో జరగడంతో గం టకు పైగా రైలు నిలిపి ఉండడంతో నిజా మాబాద్–బాసర వెళ్లే ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఎన్నికల అవగాహనపై ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఎన్నికల అవగా హనపై మెప్మా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ అడిషనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ రాజేందర్ హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లను చైతన్యపరిచేందుకే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుమన్నారు. అందరు ఓటు హక్కును సద్వి నియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. టౌన్ ప్రాజెక్టు అధికారి రమేష్, డిప్యూటీ తహసీల్దార్ బాబుసింగ్, మెప్మా అధికారులు మాధురి, శోభ, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి



నందిపేట్: కేంద్ర పథకాలను ఇంటింటికి తిరు గుతూ ప్రచారం చేయాలని ఎంపీ అర్వింద్ మండల బీజేపీ నాయకులకు సూచించారు. మండల బీజేపీ నాయకులకు ఎంపీ ఎన్నికల ప్రచారంపై గురు వారం దిశానిర్దేశం చేశారు. బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన కొనసాగుతుందని ప్రజలకు వివరిం చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరే శం, ఆరుట్ల రమేశ్, శేఖర్‌రెడ్డి, కొండాపురం భోజన్న తదితరులు పాల్గొన్నారు.

మూలమలుపు.. ప్రమాదాలకు పిలుపు

- కనిపించని హెచ్చరిక బోర్డులు
- భయాందోళనలో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ రూరల్: మండంలోని నాగారం దా టాకా గాంధీనగర్ నుంచి కొత్తపేట్, ముత్తకుంట వె ళ్లాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ఈ దారి లో అతిప్రమాదకరమైన మూల మలుపులు ఉండ టంతోపాటు కల్వార్టులు పూర్తిగా శిథిలావస్థకు చేరు కున్నాయి. గాంధీనగర్ తండా నుంచి మల్కాపూర్ తండా, లింగితండా, కొత్త పేట్ వరకు దాదాపు ఏ డు కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఈ ప్రదేశంలో ఐదు చోట్ల అత్యంత ప్రమాదకరంగా మూల మలు పులు ఉన్నాయి. దీంతో వాహనదారులు భయం గుప్పిట్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఈ దారిలో నిత్యం వందలాది వాహనాలు వెళుతున్న సంబం ధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు.

దెబ్బతిన్న కల్వర్టులు..

నిజామాబాద్–వర్ని రహదారిలో 13 ప్రదేశాల్లో క ల్వర్టులు ఉన్నాయి. అందులో వివిధ ప్రాంతాల్లో ఐదు కల్వర్టులు పూర్తిగా కులిపోయాయి. మరికొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా దాదా పు గాంధీనగర్ నుంచి కొత్తపేట్ గ్రామం వరకు మొ త్త అటవీ ప్రాంతం కావడంతో రాత్రివేళలో వా హన దారులకు ఎక్కడ కల్వార్ట్ ఉందో, ఎక్కడ మూలమ లుపు ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈక్ర మంలో నెల రోజుల్లో పదుల సంఖ్యలో వాహనదా రులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా మూల మలుపులు, కల్వర్టుల వద్ద ఎక్కడకూడా సంబంధిత అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును విస్తరించి, తగిన చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.





గాంధీనగర్- ముత్తకుంట గ్రామాల మధ్య ప్రమాదకరంగా ఉన్న మూలమలుపులు



శిథిలావస్థకు చేరుకున్న కల్వర్టు

రోడ్డును విస్తరించాలి..

మా తండాను కలుపుకుంటుపోతున్న నిజామాబాద్–వర్ని రోడ్డు అత్యంత ప్రమాదకరంగా ఉంది. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవు తున్నారు. అధికారులు స్పందించి రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించాలి.

–సూర్య, ఆటో డ్రైవర్, మల్కాపూర్‌తండా

నిధులు మంజూరయ్యాయి..

నిజామాబాద్– వర్ని రోడ్డు వెంబడి ఉన్న శిథిలమైన కల్వర్టుల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. అటవీశాఖ అధికారులు రోడ్డు వెడల్పులో భాగంగా భూమిని ఇస్తే పనులను ప్రారంభిస్తాం. మూల మలుపుల వద్ద హెచ్చరికలు, కల్వ ర్టుల ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తాం.

–ప్రవీణ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ అధికారి

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి





ధర్పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది.. డిచ్‌పల్లి మండల కేంద్రంలో..

ధర్పల్లి/డిచ్‌పల్లి/ఇందల్వాయి/సిరికొండ: దోమల ద్వార వచ్చే మలేరియా వ్యాధిపై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. రూ రల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో గురు వారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయా మండల కేంద్రాల్లో వైద్య సిబ్బంది ర్యాలీలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పిం చారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉం చుకోవాలని సూచించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు వివరించారు. నివాస ప్రాం తాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవా లని, తీవ్రమైన చలిజ్వరం, ఒంటినొప్పులు, వాం తులు, వికారం వంటి జబ్బు లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మం డల వైద్యాధికారులు శంకర్, సుశాంత్, ప్రత్యూష, మానస, అర్వింద్, సిబ్బంది శశిధర్, సుశాంత్‌రెడ్డి, నారాయణ, మేరీ, నిర్మల, మురళి, వాజిద్, నరేం దర్, మీన, వెంకటేశ్వర్లు, గోపి, భారతి, అనం త్‌రావు, రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందల్వాయి మండల కేంద్రంలో..



సిరికొండ మండల కేంద్రంలో..

సదస్సును జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూ రుకాపు సంఘ భవనంలో ఈనెల 27న నిర్వహిం చనున్న సదస్సును జయప్రదం చేయాలని తెలం గాణ సోషల్ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ వినా యక్‌రెడ్డి, ఐఎస్‌ఎం రాష్ట్ర బాధ్యులు కృష్ణప్రసాద్ కోరారు. నగరంలోని క్లాసిక్ ఫంక్షన్‌హాల్‌లో గురు వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం దేశం మతతత్వ విద్వేష రాజకీయాలతో అట్టుడుకుతుందన్నారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులపైనే ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించాలన్నారు. నాయకులు వనమాల కృష్ణ, వెంకన్న, భూమయ్య, సుధాకర్, రాజశేఖర్, అనిల్, సాయరెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 28న హైదరా బాద్‌లో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యం లో జరిగే జాతీయస్థాయి పోటీలకు శివాని, కార్తీక, అనన్యపాటిల్, సాధ్వి, యశ్వంత్, వైష్విక, నవ్యశ్రీ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ఈమే రకు గురువారం పాఠశాలలో రీజినల్ ప్రతినిధి విద్యార్థులకు ప్రవేశ పత్రాలను అందజేశారు. ఉపా ధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రాజు, వనిత, జ్యోతి, సాహితి పాల్గొన్నారు.

సమాచారం..

మండల సమావేశం వాయిదా

ఇందల్వాయి: మండలకేంద్రంలో గురువారం నిర్వహించాల్సిన ఇందల్వాయి మండల సర్వసభ్య సమావేశం సరైన కోరం లేక వాయిదా పడ్డట్లు ఎం పీడీవో అనంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణీ త సమయానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఎవరు సమావేశానికి హాజరు కాని కారణంగా సమావే శాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,600	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	67,895		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	70	100
జీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	టిల్లు స్క్వేర్ (తెలుగు)-1.40 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.40, 10.30, కొం చెం హట్‌కే (తెలుగు) - 7.30
స్క్రీన్-3	హ్యాపీడేస్(తెలుగు)-10.30 ,4.30, 10.30- టినెంట్(తెలుగు) -1.40 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 11.30, 2.45, 6.00, 9.15,
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)- 1.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలు గు)-4.20, 10.35, బడే మియా చోటే మియా(3డీహిందీ)-7.15
స్క్రీన్-3	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 1.00, టిల్లు స్క్వేర్ (తెలుగు)-4.00, 10.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 7.10
స్క్రీన్ -4	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 1.10, కొంచెం హట్‌కే (తెలుగు) - 4.35, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 7.15, 10.40
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్ (తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	రత్నం (తెలుగు)